మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

46 Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, మంగళవారం 09-01-2024 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 98 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## నాలుగు వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

ప్రధాని మోదీ



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' 50 రోజుల్లో 11 కోట్ల మంది ప్రజలకు చేరువైందని ప్రధాని మోదీ అన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండకూడదన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని పునరుద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చాలా మంది ప్రజలకు పథకాలపై అవగాహన లేదని, వాళ్లలో చైతన్యం తీసుకొచ్చేందుకే సంకల్ప్ యాత్ర చేపట్టామన్నారు. నవంబర్ 15న యాత్ర ప్రారంభించిన తర్వాత ఉజ్వల్ పథకానికి 12 లక్షల దరఖాస్తులు వచ్చాయని ప్రధాని గుర్తు చేశారు. "సంకల్ప్ యాత్ర ప్రారంభించిన తర్వాత దాదాపు కోటికి పైగా టీబీ, 22 లక్షల సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించాం. బాధితులంతా వెనుకబడిన వర్గాలకు చెందినవారే. ఎక్కువగా దళితులు, ఆదివాసీలు ఉన్నారు. ఇంతకుముందు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే డాక్టర్ల దగ్గరకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు వైద్యులే రోగుల దగ్గరకి వచ్చి చికిత్స చేస్తున్నారు. పేదలకు రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా డయాలసిస్ చేస్తున్నాం. తక్కువ ధరలకే ఔషధాలు లభిస్తున్నాయి. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేదలకు వరంగా మారింది" అని ప్రధాని మోదీ అన్నారు.

ప్రజల ఇళ్లకు అధికారులు, రాజకీయ నాయకులు వచ్చి ప్రభుత్వ పథకాలతో ప్రయోజనం పొందారా లేదా అని అడుగుతారని ఎవరైనా అనుకున్నారా అని ప్రశ్నించారు. 'మోదీ గ్యారంటీ'ల గురించి ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. దేశంలో చాలా తరాలు తమ కలలను నెరవేర్చుకోలేకపోయాయని, వాటిని నిజం చేసేందుకు కేంద్రం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోందన్నారు. పేదలు, మహిళలు, రైతులు, యువకులను నాలుగు వర్గాలుగా అభివర్ణించిన ప్రధాని.. వారి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ), పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన తదితర పథకాలు అర్హులందరికీ చేరువయ్యేలా, వారిలో అవగాహన కల్పించేందుకు కేంద్రం సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

## గందరగోళం లేకుండా ఓటరు జాబితా సవరణకు చర్యలు

ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్ కుమార్ మీనా




అమరావతి, (విజయభాను న్యూస్) : ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామని ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12లోపు పరిష్కరిస్తామని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గందరగోళం లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు. "మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ కేసులు, ఓటు బదిలీ దరఖాస్తులను ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించాం. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా తేల్చాం. కొన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. చంద్రగిరి నియోజకవర్గంలో ఐపీసీ, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టాం. అక్కడ

తరువాయి 2లో..

## ఇది వృథా ప్రయాసే..

పుణె ఉప ఎన్నికపై సుప్రీం స్టే



దిల్లీ: మహారాష్ట్రలోని పుణె లోక్‌సభ కు ప్రాతినిధ్యం వహించిన ఎంపీ గిరీశ్ బాపత్ గతేడాది మార్చిలో మరణించారు. నాటి నుంచి ఖాళీగా ఉన్న ఆ స్థానానికి తక్షణమే ఉప ఎన్నిక నిర్వహించాలని గత డిసెంబరులో బాంబే హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపై ఈసీ.. సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై తాజాగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఈసీ తన వాదనను వినిపించింది. ప్రస్తుత లోక్‌సభ పదవీకాలం ఈ ఏడాది జూన్ 16తో ముగియనుందని, ఈ సమయంలో ఉప ఎన్నిక నిర్వహించడం వృథా ప్రయాసే అవుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈసీ వాదనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. పుణె లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించాలంటూ బాంబే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. అదే సమయంలో, ఖాళీ అయిన పుణె స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించడం ఎందుకు ఆలస్యమైందని ఈసీని ప్రశ్నించింది. దీనిపై తదుపరి విచారణను మార్చి లేదా ఏప్రిల్‌లో చేపడుతామని వెల్లడించింది. ఈ విషయంపై గతంలో బాంబే హైకోర్టు విచారణ జరిపింది. ప్రజాస్వామ్య

తరువాయి 2లో..

## నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు

అసెంబ్లీ స్పీకర్‌కు, మండలి చైర్మన్‌కు వైసిపి ఫిర్యాదు



అమరావతి. (విజయభాను న్యూస్) : ఎన్నికల దగ్గరపడుతున్న వేళ.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. అధిష్ఠానంపై ధిక్కారస్వరం వినిపించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. గీతదాటిన నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్‌లకు వైఎస్ఆర్సీపీ ఫిర్యాదు చేసింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, గుంటూరు జిల్లాకు చెంది ఉండవల్లి శ్రీదేవితో సహా ఎమ్మెల్సీలు వంశీ కృష్ణ యాదవ్, సి.రామచంద్రయ్యపై ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పార్టీ విప్‌ను ధిక్కరించి ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి ప్రత్యర్థికి ఓట్లు వేసిన విషయం తెలిసిందే. వీరిని

తరువాయి 2లో..

## ప్రజలారా కలిసి రండి.. డ్రగ్స్ రహిత ఏపీ కోసం యుద్ధం చేద్దాం



అమరావతి: వైకాపా సర్కారు పాపాలు.. పాఠశాల విద్యార్థుల పాలిట శాపాలుగా మారాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. పాఠశాలల్లో గంజాయి, మద్యం, అసాంఘిక కార్యకలాపాలతో విద్యార్థి దశలోనే పిల్లల బంగారు భవిష్యత్తు నాశనమవుతోందన్నారు. ప్రజలారా కలిసి రండి.. మహమ్మారిపై యుద్ధం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు లోకేశ్ ఓ వీడియో విడుదల చేశారు. "వైకాపా పాలనలో బడి, గుడిలోకి గంజాయి వచ్చేసింది. విద్యార్థులు మద్యం మత్తులో బడికొస్తున్నారు. సీఎం జగన్ ఇంటి ఎదురుగా గంజాయికి బానిసైన పిల్లాడి తల్లి ఆవేదన వ్యక్తం చేస్తే.. ఆమెని పోలీసులు బెదిరించి నోరు మూయించారు. సీఎం ఇంటికి సమీపంలో డ్రగ్స్ మత్తులో గ్యాంగ్ రేప్ జరిగితే నేటికీ నిందితుడిని పట్టుకోలేదు. అక్కడే మద్యం మత్తులో ఓ ఉన్మాది.. అంధురాలిని హత్యచేస్తే చర్యల్లేవు. గంజాయి, మద్యం, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల నుంచి పిల్లల్ని కాపాడే వరకూ పోరాడుతూనే ఉంటా. చంద్రగిరిలో 9వ తరగతి అమ్మాయి గంజాయికి బానిసైంది. చోడవరంలో ఏడో తరగతి విద్యార్థులు స్కూలులో మద్యం తాగారు. వీడియో తీసిన వ్యక్తిపై వారు దాడికి పాల్పడ్డారు. దండుపాళ్యం వైకాపా సర్కారుకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఈ మహమ్మారిపై ప్రతిపక్షంగా ఉంటూనే

తరువాయి 2లో..

## తెలుగుదేశం పార్టీని వదిలి వెళ్తామని కలలో కూడా ఊహించలేదు



విజయవాడ: తెలుగుదేశం పార్టీని వదిలి వెళ్తామని కలలో కూడా ఊహించలేదని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కార్పొరేటర్ కేశినేని శ్వేత అన్నారు. కార్పొరేటర్ పదవికి శ్వేత సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె తన రాజీనామా లేఖను నగర మేయర్‌కు అందజేశారు. రాజీనామా ఆమోదం తర్వాత తెదేపాను వీడనున్నట్లు చెప్పారు. అనంతరం శ్వేత మాట్లాడుతూ.. "పార్టీని వీడాల్సి వస్తుందని నేను, ఎంపీ కేశినేని నాని ఎప్పుడూ ఊహించలేదు. ఎందుకంటే.. పార్టీ, అధినేత చంద్రబాబుపై

తరువాయి 2లో..

## జివిఎంసి ప్రాజెక్టులను పరిశీలించిన ట్రైనీ ఐ.ఏ.ఎస్ లు




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జివిఎంసి చేపడుతున్న పలు ప్రాజెక్టులను ట్రైనీ ఐ.ఏ.ఎస్ లకు వివరించాలని జివిఎంసి కమీషనరు సిఎం సాయికాంత్ వర్మ జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రాజెక్టు ఆఫీసర్ బంటు సన్యాసినాయుడు, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, కె.వి.ఎన్ రవి, కృష్ణారావులను ఆదేశించారు సోమవారం విశాఖ నగరానికి విచ్చేసిన 18 మంది 2022 బ్యాచ్ ట్రైన్ ఐ.ఏ.ఎస్ లకు. జివిఎంసి అధికారులు నగరంలో చేపడుతున్న పలు ప్రాజెక్టులను వారికి చూపించి వివరించారు. ముఖ్యంగా కాపులుప్పాడ లోనే జిందాల్ చేపడుతున్న చెత్త నుండి విద్యుత్ తయారు చేయు ప్రాజెక్టులను ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థను, ఎంవిపి లోని స్పోర్ట్స్ ఎరీనాను ఐ.ఏ.ఎస్ లకు వారు వివరించారు. నగరంలోని వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించడం ద్వారా చెత్త నుండి విద్యుత్తు తయారు చేసే ప్రాజెక్టును వివరించారు.

తద్వారా నగరం లో కాలుష్యం తగ్గించడమే కాకుండా నగర అవసరాలకు విద్యుత్ ను వినియోగించవచ్చునని తెలిపారు. ముడసర్లోవ లోని వలోని ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థ ద్వారా 40 శాతం విద్యుత్ ఆదా చేయగలుగుతున్నామని వారికి తెలిపారు. అత్యంత ఆధునికమైన సౌకర్యాలతో నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనాను వారికి చూపించారు.

ఈ కార్యక్రమంలో జిందాల్ కంపెనీ ప్రతినిధులు, ఫ్లోటింగ్ సోలార్ నిర్వాహకులు, జివిఎంసి ఉపకార్య నిర్వహణ ఇంజనీరు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.




Star Facilities with Economic Price
@999/-
Centrally located with good hospitality



- 32 " LED TV with USB drive
- E-Safe Locker • Lift facility
- Coffee / Tea Maker • WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

## అంగన్వాడీ కార్యకర్తలు అండగా తెలుగుదేశం పార్టీ

వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు).



పరవాడ : పరవాడ మండలం లో అంగనవాడి టీచర్స్ వేతనాలు పెంచాలని ధర్నా కు దిగితే ఇప్పటి వరకూ ఈ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గాని , ఈ ప్రభుత్వం స్పందించ కుండా , చర్చలు జరపకుండా వారిని రాత్రులు పగలు ధర్నాలతో ఉంటే వారిని తొలగించాలి అని ఒక నియంత లా ఆలోచన చేస్తూ రావాడ పంచాయతీ లో 7 అంగనవాడి సెంటర్ లు తలపులు తాళాలు పగల కొట్టి మరీ ఒక్క రోజు తెరిచి మిగతా రోజులు నుండి అంగనవాడి దిక్కు చూడ లేదు ఈ దౌర్భాగ్య ప్రభుత్వం అని మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న వాపోయారు . అంగన్వాడీ టీచర్స్ కు కార్యకర్తలు కు అందరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అనే నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి వర్యులు గా ప్రమాణం స్వీకారం చేసిన తరువాత అంగన్వాడీ టీచర్స్ న్యాయం చేయడానికి సిద్ధముగా ఉన్నారు. బాలింతలకు, గర్భిణీలకు, చిన్న పిల్లలకు , బాలికలకు, పోషకాహార మెటీరియల్, గుడ్లు, రేషన కూడా ఇవ్వడం లేదు. ఇవి ఇవ్వకుండా తప్పించుకునే మార్గం లో వారితో చర్చలు జరపకుండా చేస్తున్నారు అని దుయ్య పెట్టారు . ఇలాంటి దౌర్భాగ్య ప్రభుత్వం ను త్వరలోనే ప్రజలు అందరూ ఇంటికి పంపించడానికి సిద్ధముగా ఉన్నారు అని వియ్యపు చిన్నా మాట్లాడటం జరిగింది.

ఈ కార్యక్రమంలో దాసరి వెంకట రమణ (ఎక్స్ వైస్ సర్పంచ్), కూ%శీ%ద్రపు శ్రీను (వార్డ్ మెంబెర్), శాలాపు రమణ (సీనియర్ టిడిపి నాయుకులు), దాసరి సోమేశ్వరి స్కూల్ కమిటీ చైర్మన్, ద్వార పూడి సంతోష్,మహిళలు ప్రజలు అందరూ పాల్గొన్నారు.



55వ వార్డు దర్మానగర్ లో నివాశి టిడిపి సీనియర్ కార్యకర్త బి.సహాదేవ అకాలమరణం చెందినందున వారి కుటుంబాన్ని వార్డు సీనియర్ నాయకురాలు మరియు రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి డా"ఈతలపాక సుజాత పరామర్శించి రూ"5000/-"లు అందజేసారు. వార్డు అద్యక్షులు జి.వీరుబాబు, ప్రదాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు, ఈ.ఈశ్వరరావు, ఎం.దేవి, బూత్ కన్వీనర్లు,కె.సత్యకుమార్, జి.నాగరాజు, జె.రామకృష్ణ, జె.ప్రకాష్, పి.చంద్రరావు పాల్గొన్నారు

## చెత్తను తరలిస్తున్న వాహనంను అడ్డుకున్న కార్మికులు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ తగరపువలస మార్కెట్ వద్ద జి వీఎంసీ అధికారులు సోమవారం చెత్తను తరలిస్తుండగా కార్మికులు వాహనం ను అడ్డుకున్నారు. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము కార్మికులుకు నచ్చజెప్పగా కార్మికులు వినలేదు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ కమీషనర్ మిగిలిన సిబ్బంది సమ్మెను ఆపేవిధంగా ప్రయత్నిస్తున్నారనీ , కార్మికులు ఎదురు తిరిగి చెత్తని తరలించిన వాహనాన్ని అడ్డుకోవడంతో జివిఎంసి అధికారులు అక్కడ నుంచి వెనుతిరిగారని, గత కొన్ని రోజులుగా జీవీఎంసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్నారు కానీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా దొడ్డి దారిన కార్మికులు చేస్తున్నటువంటి పనులను వేరే కార్మికులతో పని చేయించాలని ప్రయత్నిస్తున్నారనీ తెలిపారు. వారిని సమ్మెలో ఉన్న కార్మికులు ఎక్కడకక్కడ అడ్డుకొని వెనక్కి పంపుతున్నారనీ, ప్రభుత్వం ఎప్పటికైనా జివిఎంసి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెని విరమింపజేయాలనీ, లేనియెడల చెత్తని జివిఎంసి ఆఫీసుల వద్ద ఎమ్మెల్యేలు మంత్రులు ఇల్లు వద్ద చెత్తను వేసి నిరసన తెలియజేయవలసి వస్తుందనీ ఆర్ ఎస్ ఎన్ మూర్తి హెచ్చరించారు .

ఈ కార్యక్రమంలో సురేషు, రాజేష్ ,వెంకట్, శ్రీను, సిఐటియు నాయకులు రవ్వ నర్సింగరావు , తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ లకు సంఘీభావం తెలిపిన ఇండిపెండెంట్ అభ్యర్ధిని

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : భీమిలి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న నాగోతి నాగమణి సోమవారం తగరపువలస లో రిలే నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్వాడీలకు తమ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలు తభ న్యాయమైన కోర్కెలు తీర్చాలనీ గత 28 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని చెప్పారు. గతంలో కంటే ఇప్పుడు చాలా పనిభారం అయిందనీ అన్నారు.పనికి తగ్గ వేతనం చెల్లించడం లేదనీ, నిజాయితీగా పనిచేసిన మిమ్మల్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. ఇకనైనా అంగన్వాడీలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రప్రభుత్వం వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలనీ చెప్పారు.అనంతరం ఆమెఆనందపురంమండలం,వేములవలస గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఆమె పలు గ్రామాల్లో పర్యటన చేసి అక్కడే ఉన్న నిరుపేదలైన వృద్ధులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చీరలు,దుప్పట్లు పంపిణీ చేశారు.

## పెంచిన పెన్షన్ పంపిణీ



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండలంలో మడుతూరు గ్రామంలో యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) ఆదేశాల మేరకు జగనన్న పెంచిన రూ. 3 వేలు వైయస్సార్ పెన్షన్ కానుకను సర్పంచ్ , ఎంపీటీసీ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లబ్ధిదారులకు సోమవారం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సీఎం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శనివాడ జవ్వాలనాయుడు , సర్పంచ్ మోటూరు సంజీవి , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట వెంకటేష్ , బలిరెడ్డి శ్రీను , పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు .

## కంచర్ల చేతులమీదుగా మెగాస్టార్ ఫ్యాన్ చిత్రం ఆడియో లాంచ్



– సందడి చేసిన చిత్ర బృందం సభ్యులు

విశాఖపట్నం జనవరి 8: విశాఖలో మెగాస్టార్ ఫ్యాన్ చిత్ర బృందం సందడి వేసింది. అల్లు ప్రొడక్షన్ బ్యానర్పై కిరణ్ వారియర్ దర్శకత్వంలో లక్స్ రాజ్ హీరోగా, సోనిరెడ్డి హీరోయిన్గా అల్లు శ్రీరాములు నాయుడు నిర్మాతగా నిర్మించిన ఈ చిత్రం ఆడియో లాంచ్ కార్యక్రమం నగరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కంచర్ల సినీ నిర్మాతి కంచర్ల అచ్చుతారావు మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న సినిమాలు తీసే నిర్మాతలకు ప్రభుత్వం నుంచి ప్రొత్సాహం లేకుండా పోయిందని, దీంతో రెండో సినిమా తీసేందుకు అవకాశం రాకుండా ఉన్నాయన్నారు. హైదరాబాద్లోని రామోజీఫిల్మిసిటీ మాదిరిగానే చిన్నతరహా సినిమాలు తీసే నిర్మాతల కోసం ప్రత్యేకంగా ఒక స్టూడియో ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని. దీనికి ప్రభుత్వ సహకారం కూడా అవసరమన్నారు. చిన్న సినిమాలు కూడా ఆడిందేకు రాష్ట్ర వ్యాప్తంగా 50 నుంచి 60థియేటర్లుకు అవకాశం కల్పించాలన్నారు. డైరెక్టర్ కిరణ్ వారియర్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవీ సమాజానికి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ఈ చిత్రం నిర్మాణం చేశానని, అయితే ముఖ్యంగా సమాజంలో చీడపురుగులను ఏరియాలన్నదే ఈ చిత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కేవలం చిరంజీవి అభిమానులకే కాకుండా. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు. నిర్మాత అల్లు శ్రీరాముల నాయుడు మాట్లాడుతూ గతంలో కలియుగ భగవాన్ ఒక సినిమా తీశానని, ఇది తన రెండో సినిమా అని. ఈ సినిమా ముఖ్యంగా యువతను అలరిస్తుంది అన్నారు. సినిహీరో లక్స్ రాజ్, హీరోయిన్లు సోను రెడ్డి లు మాట్లాడుతూ ఈ సినిమా మాకు మంచి కెరీరి కల్పిస్తుందన్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన పాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరో వైపు జబ్బర్దస్తే సభ్యుల బృందం చేసిన కామెడీ స్కిట్లు, ఇతర డ్యాన్సు అలరించాయి. ఈ కార్యక్రమంలో చిత్ర తారాగణంతో పాటు ఎస్ఎస్ఎస్ఎస్ క్రియేషన్స్ నిర్మాతగా కంచర్ల అచ్చుతరావు, జబర్దాస్ అప్పారావు, శాంతి స్వరూప్. గెడ్డం మురళి, క్యారెక్టర్ ఆర్టిస్ట్ సతీష్ సరిపల్లి, డి ఫేమ్ హరనాథ్ రెడ్డి మాస్టర్ లక్స్ రాజా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాంస్కృతిక సాంప్రదాయం కాపాడుదాం




పరవాడ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాయిరాంలి పరవాడ:- తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలను ముఖ్యంగా తెలుగు భాషను రక్షించుకోవాలి ఉద్దేశంతో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ శ్రీ రాజరాజ నరేంద్ర పట్టాభిషేక శహస్రాబ్ది నీరాజనం గా రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఈనెల 5,6, 7, జనవరి 2024 తేదీలలో గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం రాజమహేంద్రవరంలో అత్యంత వైభవంగా భారీ స్థాయిలో మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు నిర్వాహకుల పిలుపుమేరకు పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తున్న కవి, రచయిత, ఎం. ఎస్. ఎస్. సాయిరామ్ హాజరై శ్రీ నారాయణభట్టు వేదికపై కవితా నీరాజనం లో భాగంగా కవి సమ్మేళనం లో పాల్గొని తెలుగు భాష గొప్పదనం గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో డాక్టర్. ఎస్. ఎస్. కొల్లూరి హెచ్.టి.పద్మజ చేతుల మీదుగా ప్రశంసా పత్రము గోల్డ్ మెడల్, ఫీల్డ్ అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా నన్నయ్య విద్యాలయం ప్రొఫెసర్ తరపట్ల సత్యనారాయణ, పరవాడ పీహెచ్సీ వైద్యులు డా.హారిక డా. జయశ్రీ కరిష్మా, ఆప్తాల్మిక్ ఆఫీసర్ వెంకట్రావు, ఆరోగ్య సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు

ఇప్పటికే పార్టీ నుంచి సీఎం జగన్ సస్పెండ్ చేశారు. ఎమ్మెల్సీ వంశీ కృష్ణ యాదవ్ ఇటీవలే జనసేన పార్టీలో చేరారు. ఇక, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య ఇటీవలే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని ఆయన నివాసంలో కలిసిన సంగతి తెలిసిందే. టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లిన సి.రామచంద్రయ్య మాట్లాడుతూ%ా% ఆంధ్రప్రదేశ్ మళ్లీ కోలుకోలేని విధంగా ఏపీని జగన్ అప్పులపాలు చేశారని విమర్శించారు. ఏమి చేసినా జగన్ చేసిన అప్పులు తీరవని, ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి ఆయన చెప్పినా వినే పరిస్థితి లేదని బాహటంగా ధ్వజమెత్తారు.

## ప్రజలారా కలిసి రండి..

రాజీలేని పోరాటం సాగిస్తున్నాం. తెదేపా-జనసేన ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం మనమంతా కలిసి యుద్ధం చేద్దాం. మన పిల్లల్ని కాపాడుకుందాం" అని పిలుపునిచ్చారు.

## తెలుగుదేశం పార్టీని వదిలి వెళ్తామని కలలో కూడా ఊహించలేదు

మాకున్న అభిమానం, ప్రేమ అలాంటిది. కానీ ఈరోజు పార్టీయే మమ్మల్ని కాదనుకుంటోంది. అధినేతే మమ్మల్ని వద్దనుకుంటున్నారు. ఒక సిట్టింగ్ ఎంపీ అయిన కేశినేని నానికి.. విజయవాడ ప్రాంతంలో జరిగే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవద్దని సమాచారం వచ్చింది. ఇంత జరిగిన తర్వాత పార్టీలో ఉండడం సరైంది కాదని మేం భావించి ఈ నిర్ణయం తీసుకున్నాం. మేం ఎవరినీ తప్పుబట్టడం లేదు. పార్టీ కోసం అధినేత చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకొని ఉంటారు" అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి త్వరలోనే రాజీనామా చేయనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని నాని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

"తెదేపాకు నా అవసరం లేదని అధినేత చంద్రబాబు భావించిన తరువాత కూడా నేను పార్టీలో కొనసాగడం కరెక్ట్ కాదని నా భావన. కాబట్టి త్వరలోనే దిల్లీ వెళ్లి స్పీకర్‌ను కలిసి ఎంపీ పదవికి రాజీనామా చేస్తా. దాన్ని ఆమోదించిన మరుక్షణం తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తా" అని ఈ నెల 6న ఎక్స్‌లో నాని పేర్కొన్నారు.

## గందరగోళం లేకుండా ఓటరు జాబితా సవరణకు చర్యలు

ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది బీఎల్‌వోలపై చర్యలు తీసుకున్నాం. పర్చూరులో 10 ఎఫ్‌ఐఆర్‌లను నమోదు చేశాం. జీరో డోర్ నంబర్లు, ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97 శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించాం. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయి" అని ముకేశ్‌కుమార్ మీనా వివరించారు.

## ఇది వృథా ప్రయాసే..

### పుణె ఉప ఎన్నికపై సుప్రీం స్టే

పాలనలో నిర్ణీత కాలానికి మించి నియోజకవర్గాలు.. ఎవరి ప్రాతినిధ్యం లేకుండా ఖాళీగా ఉండటం తగదని అభిప్రాయపడింది. పుణె స్థానం ఖాళీ అయిన నాటి నుంచి పలు అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఈసీ ఉప ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేసింది. పుణె విషయంలో ఈసీ చెప్పిన వివరణ అస్థిరంగా ఉందని తప్పుబట్టింది. ఆ స్థానంలో తక్షణమే ఉప ఎన్నిక నిర్వహించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపైనే తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది.

## రాబోయే శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో వెలములకు జనాభా ప్రతిపాదికంగా ప్రాధాన్యత కల్పించాలి




విశాఖపట్నం, జనవరి 7: రాబోయే శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వెలమలకు రాజకీయ ప్రధానిత్య కల్పించే విధంగా పోరాడాతముని ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుక్క చినబాబు అన్నారు. ఆదివారం విశాఖపట్నం వెలమ సంక్షేమ సంఘం సెంట్రల్ ఆర్గనైజేషన్ సంఘ కార్యాలయంలో కార్యవర్గం,వెలమ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో సుమారు వెలమలు 48లక్షల జనాభా ఉన్నారుని రాబోయే శాసనసభకు , పార్లమెంటుకు అత్యధిక స్థానాలు కల్పించే విధంగా పోరాడుతామని పెద్దలందరూ సమావేశంలో తీర్మానించారు. జనవరి నెలాఖరులో గాని, ఫిబ్రవరిలో గాని రాష్ట్రంలో ఉన్న వెలమ ప్రజా ప్రతినిధులు, పెద్దలుతో అందరితో విశాఖపట్నంలో ఒక సమావేశ ఏర్పాటు చేస్తామన్నారు. వెలమ భవనం ఆధునీకరణ కోసం నిధులు సమకూర్చుకోవడం కోసం ఒక కమిటీ ఏర్పాటు చేస్తామని తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం వెలమ కమ్యూనిటీ భవనానికి 75 సెంట్లు భూమి ఇస్తామని ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఆ యొక్క భూమిని త్వరలో మన వెలమలు కు అందే విధంగా ప్రభుత్వం పెద్దలతో మాట్లాడడానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ వెలమల సంక్షేమమే ధ్యేయంగా ఈ సంఘంపనిచేస్తుందన్నారు. రాబోయే శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో వెలమ కు 20 శాసనసభ స్థానాలు 5 పార్లమెంట్ స్థానాలు కల్పించాలని రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవెలమ పెద్దలు మాజీ శాసనసభ్యులు తైనాల విజయ్ కుమార్, అల్లు గౌరు నాయుడు చలుమూరు అప్పల సత్యనారాయణ,ఎర్ర సన్యాసినాయుడు, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్అల్లు శంకర్రావు, బొడ్డు నరసింహ పాత్రుడు, జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ పైల ముత్యాల నాయుడు, ప్రొఫెసర్ రొంగలి శివప్రసాద్, మధురవాడ వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు చలుమూరు నాయుడుబాబు, కరణం రాము నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ భరత్ ,సంఘం కార్యదర్శి బండారు రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి మిడతాన బాపు నాయుడు, సంఘం ఉపాధ్యక్షులు రొంగలి వెంకట త్రినాధ రావు, సిరికి పోతురాజు, ఎమ్. తమ్ము నాయుడు, డాక్టర్ దేముడు మాస్టారు, రంధి పరదేశి నాయుడు, పోల ప్రసాద్, సింగపల్లి రామారావు సింగంపల్లి రమణబాబు, తదితరు కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# జివిఎంసి లో "జగనన్నకు చెబుదాం"కు 123 వినతులు

## జివిఎంసి కమీషనరు సిఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం జనవరి-08:- నిర్ణీత సమయం లో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కారించాలని అధికారులకు జివిఎంసి కమీషనరు సిఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యలయం లో జరిగిన "జగనన్నకు చెబుదాం" (స్పందన) కార్యక్రమములో పాల్గొని ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమీషనరు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 123 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా ఒకటవ జోన్ కు 02, రెండవ జోన్ కు 17, 3వ జోన్ కు 25, నాలుగవ జోన్ కు 13, 5వ జోన్ కు 15, ఆరవ జోనుకు 23, ఎడవ జోన్ కు 01, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 16 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగామునకు 02, రెవెన్యూ విభాగమునకు 14, ప్రజా ఆరోగ్య విభాగమునకు 02, పట్టణ ప్రణాళిక విభాగానికి 59, ఇంజినీరింగు విభాగమునకు 40, మొక్కల విభాగమునకు 01, యు సి డి విభాగానికి 01 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమిషనరు సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణీత సమయంలో ఆర్జీలను పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించినవి, లేనివీ అనే వివరాలతో తర్వాత వచ్చే వారం జగనన్నకు చెబుదాం కార్యక్రమములో తెలియపరచాలని అధికారులకు కమిషనరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు డా.వై. శ్రీనివాసరావు, సిసిపి సురేష్ కుమార్, డెప్యూటీ డైరెక్టర్ ఆఫె హార్టికల్చర్ ఎం.దామోదరరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, డిఇఓ శ్రీనివాసరావు, కార్యదర్శి పి నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు రామ్ మోహన రావు, వేణుగోపాల్, శ్యాంసన్ రాజు, గోవింద్, డిపిఓ చంద్రిక, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసరు డా.కిషోర్, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనీల్ నీరుకొండ రెండు రోజుల సాహస యాత్ర




భీమునిపట్నం : విజయభాను న్యూస్ : అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల జాతీయ సేవా పథకం తరుపున రెండు రోజుల సాహస యాత్ర నిర్వించారు. సామాజిక బాధ్యత తో పాటు విద్యార్థి తనలో నాయకత్వ, శారీరక ఆరోగ్యం ఇతర లక్షణాలు అలవర్చుకునేల చేయడం జాతీయ సేవా పథకం ముఖ్య ఉద్దేశం. ఇందుకోసం అల్లూరి సీతారామరాజు జిల్లా లో లంబసింగి లో జనవరి 6 , 7 తేదీలలో ఈ శిబిరం నిర్వహించారు. 6 తేదీ రాత్రి అక్కడ బస చేసి 7 తేదీ ఉదయం ట్రెక్కింగ్ కి వెళ్ళారు. ఇలాంటి కార్యక్రమాలు వలన సామూహిక కలివిడితనం, బాధ్యత పంచుకొని పనిచేయడం లాంటి లక్షణాలు పెరుగుతాయని జాతీయ సేవా పథకం అధికారి డా.శివ కుమార్ తెలిపారు. చదువు తో పాటు సమాజం లో ఉన్నత స్థాయి కి వెళ్లేందుకు అన్ని రంగాల్లో సమర్థత అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు వాటికి దోహదపడతాయి అని ప్రిన్సిపల్ డా.ఎల్.వంశీ కృష్ణ రెడ్డి చెప్పారు. సుమారు 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. కళాశాల డీన్ డా. పి.వి.సుధాకర్ ఈ బృందాన్ని అభినందించారు.

# "స్పందన" ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం చేయాలి

## - విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హాన్




విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు "స్పందన" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక గారి ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్హీన్ గారు జనవరి 8, సోమవారం నాడు నిర్వహించారు. ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీగారు 35 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

సంతకవిటి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదనపు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తనకు చెందిన 19.700 టన్నుల మొక్కజొన్న పిక్కలను తెర్లాం మండలంకు చెందిన వ్యక్తికి రూ. 10 లక్షలకు విక్రయించగా, అతను రూ. 4 లక్షలు మాత్రమే చెల్లించి, మిగిలినసొమ్ము చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపు ఎస్పీ విచారణ చేపట్టి, ఫిర్యాదికి న్యాయం చేయాలని, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని రాజాం రూరల్ సిఐను ఆదేశించారు.

విజయనగరం వైఎస్ఆర్ నగర్ కు చెందిన ఒకామె అదనపు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తమకు డెంకాడ మండలం అక్కివరం గ్రామంలో 0.85 సెంట్లు వ్యవసాయ భూమి కలదని, సదరు భూమిని తమ కుటుంబానికి చెందిన వ్యక్తే కాజేయాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతని నుండి రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపు ఎస్పీ విచారణ చేపట్టి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని డెంకాడ ఎసు ఆదేశించారు.

గంట్యాడ మండలం నీలావతి గ్రామానికి చెందిన వ్యక్తి అదనపు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తాను డాక్యుమెంట్ నం. 6575/2022 ప్రకారం నరవ గ్రామంలో కొనుగోలు చేసిన స్థలంను అదే ప్రాంతానికి చెందిన వ్యక్తి ఎటువంటి ధృవ పత్రాలు లేనప్పటికీ, ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నాడని, న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపు ఎస్పీ విచారణ చేపట్టి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదికి న్యాయం చేయాలని గంట్యాడ ఎస్ఐను ఆదేశించారు. ఎస్.కోట మండలం రేవల్లపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అదనపు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ ఎస్. కోటకు చెందిన ఒక వ్యక్తి వద్ద చిట్టీల నిమిత్తం రూ. 1 లక్ష కట్టినట్లు, సదరు వ్యక్తి చిట్టీ వాయిదాలు పూర్తయినప్పటికీ, చిట్టీ మొత్తం డబ్బులను చెల్లించడం లేదని, న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అదనపు ఎస్పీ విచారణ చేపట్టి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదికి న్యాయం చేయాలని ఎస్. కోట సిఐను ఆదేశించారు. విజయనగరం పట్టణంకు చెందిన ఒక వ్యక్తి అదనపు ఎస్పీగార్కి ఫిర్యాదు చేస్తూ తన కుమారుడికి ఉద్యోగం కల్పిస్తానని అగ్రికల్చర్ డిపార్టుమెంటులో పని చేస్తున్న వ్యక్తి తమను నమ్మించి, తమ వద్ద నుండి రూ. 3 లక్షలు తీసుకున్నట్లు, ఇంత వరకు ఎటువంటి ఉద్యోగం కల్పించకపోవడంతో, తాము డబ్బులు తిరిగి ఇచ్చేయాలని కోరినప్పటికి, డబ్బులు తిరిగి ఇవ్వకుండా త్రిప్పుతున్నారని, న్యాయం చేయాలని కోరారు.

# 40 మందితో నాన్ జాక్ కరాటి క్యాంప్




పరవాడ:-నారాయణ మూర్తి మరియుపేర్ల బ్రహ్మాజీ ఆధ్వర్యంలో నెహ్రూ పార్కు వద్ద 40 మందితో నాంజాకు కరాటే ప్రోగ్రాం నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.. ఈనెల 28వ తేదీన కరాటి అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెకండ్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఇన్వెస్ నేషనల్ మార్చల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 అనే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం యూసఫ్ గూడా హైదరాబాదు లో గల కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో నిర్వహించబడుతుందని పేర్ల బ్రహ్మాజీ, అమర్ సింగ్ పేర్కొన్నారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుమన్ విచ్చేస్తున్నారని తెలిపారు..ఆసక్తిగలవారు ఈ యొక్క కరాటే పోటీలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు..

# సన్ స్కూల్ లో సంక్రాతి సంబరాలు



భీమునిపట్నం విజయభాను న్యూస్ స్థానిక సన్ స్కూల్ లో నిర్వహించిన సంక్రాతి సంబరాలను సన్ స్కూల్ కరెస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ మరియు లక్ష్మి లావణ్య లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో భోగి మంటలు, అష్ట లక్ష్ములు, బళ్ల వేషాలు, సోదెమ్మ, హరి దాసు, కొమ్మ దాసు, జంగమయ్య, తప్పెట గుళ్ళు, కోలాటం, కోయ డాన్స్, పేకాట రాయుళ్ల, కోడి పందాలు, బొమ్మల కొలువు, శకుంతల, విష్ణుమూర్తి, లక్ష్మి దేవి, గోదా దేవి, వేష ధారణలతో విద్యార్థులు ఎంతగానో అలరించారు. ప్రత్యేకంగా పులి వేషాలు మరియు కర్ర సాము చేసిన విద్యార్థిని, విద్యార్థులు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఇవే కాకుండా వివిధ రకాలతో ఏర్పాటు చేసిన తిను బండారాలు మరియు బొమ్మలు అమ్మే దుకాణాలతో పూర్తిగా పండుగ వాతావరణం కనిపించింది. సన్ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ఈ బాల్య దశ నుండే మన తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకొని, వాటిని పాటించాలనే ఉద్దేశంతోనే ఈ సంక్రాతి ని ప్రతి సంవత్సరం ఇంత వైభవంగా చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులే కాకుండా, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని ఆనందించారు.

# శ్రీ కాశ్యప్ జూనియర్, డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖపట్నంలోని శ్రీ కాశ్యప్ జూనియర్ & డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. ఇందులో విధ్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సహంగా, ఉల్లాసంగా పాల్గొని అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీలు ముగ్గులు మరియు పతంగుల పోటీల్లో పాల్గొని ఆటపాటలతో ఎంతో సరదాగా గడిపారు. సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ప్రతి ఏటా పండుగకు మూడు నాలుగు రోజులు ముందు గానే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో కళాశాలలో సోమవారం నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. డూడూ బసవన్న, హరిదాసులు భోగి మంటలు, ముగ్గులు, గొబ్బెమ్మలతో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి గీతాలాపనలు, నృత్యాలతో ఉల్లాసంగా గడిపారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా విధ్యార్థులు తీర్చిదిద్దిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసినటువంటి శ్రీ కాశ్యప్ జూనియర్ %డ% డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టి. రవి శంకర్ వర్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల మన దేశ సంస్కృతి యొక్క విశిష్టత మరియు విలువలు పెరుగుతాయని ప్రతి ఒక్క విద్యార్థి ఇలాంటి కార్యక్రమాలను చెయ్యడం ఎంతో ఆనందదాయకమని ఇలాంటి కార్యక్రమాలను ప్రొత్సహిస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ యస్. నారాయణ మూర్తి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. సత్యనారయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యల్. జొత్స్న రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సింబ్బంది, అధిక సంఖ్యలో విధ్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముగ్గులు మరియు పతంగుల పోటీలు మరియు సంప్రదాయ దుస్తుల పొటీలలో గెలుపొందిన విధ్యార్థిని విధ్యార్థులుకు కరస్పాండెంట్ టి. రవి శంకర్ వర్మ బహుమతులు ప్రదానం చేసినారు.

## నూతన ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వంహించిన జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణ పరిధిలోని కొత్త లబ్దిదారులకు వైఎస్ఆర్ ఫించన్ నగదును సోమవారం పంపిణీచేశారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో సమావేశం నిర్వహించి విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి మాట తప్పని నేత అని తెలిపేందుకు ఫించన్ ను రూ. 3 వేలకు పెంచడమే నిదర్శనమని వెల్లడించారు. ఈకార్యక్రమంలో శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్పా పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ తలే రాజేష్, శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురం జగన్ మోహన్ రావు, రాజాం పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, ఎంపీపీ లావేటి సులోచన రాజగోపాల్, జడ్పిటిసి బండి నరసింహులు, శాసపు వేణుగోపాలనాయుడు , మున్సిపల్ కమిషినర్ ఎంవీ నాగరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# జివిఎంసి బడ్జెట్ సందర్భంగా మీరు పంపిన గిఫ్ట్ కార్డ్‌ను తిరస్కరిస్తున్నాను..

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖ నగర పాలక సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సమావేశాల సందర్భంగా మీరు వేల రూపాయల విలువ చేసే గిఫ్ట్ కార్డును నాకు పంపారు. ఈ గిఫ్ట్ కార్డును సిపిఎం కార్పొరేటర్ గా నేను తిరస్కరిస్తూ తమరికి తిరిగి పంపిస్తున్నాను. 78వ వార్డుకు సంబంధించి ఉక్కునగరం ప్రజలెవ్వరు ఈ గిఫ్ట్ కార్డులను ఆమోదించరని తెలియజేస్తున్నాను. ఈ సంస్కృతికి స్వస్తి పలకాలని గతంలో మీరు సూట్కేసు, గిఫ్ట్ కూపన్‌లు పంపినప్పుడు వాటిని తిరస్కరిస్తూ తమరికి తెలియజేసాను. కానీ మళ్ళీ ఇప్పుడు కూడా పంపించారు.

ప్రజల మీద అస్తి పన్ను భారీగా పెంచారు, చెత్త మీద యూజర్ చార్జీలు విధించారు. బిల్డింగ్ ప్లాన్ రుసుములు పెంచారు. చిన్న చిన్న కార్మికులు, అసంఘటి రంగంలో పనిచేసే కార్మికుల నెలవారీ వేతనం రూ. 15000లు పై బడిన వారికి నెలకు రూ. 200/- లు చొప్పున వృత్తి పన్ను భయపెట్టి వసూలు చేస్తున్నారు. త్వరలో మంచినీటి చార్జీలు పెంచబోతున్నారు. విశాఖ తూర్పు,పశ్చిమ,

ఉత్తర నియోజక వర్గాల పరిధిలో మంచి నీటి కొళాయిలకు నీటి మీటర్లు బిగిస్తున్నారు. ఆప్రాంతాల్లో నీటి సరఫరాను ఎన్‌సిసి అనే ప్రైవేట్ సంస్థకి కట్టబెట్టారు. ముడసరలోవ పార్కు, స్విమ్మింగ్ పూల్, స్టేడియంలు, ఆటస్థలాలు, ఖాళీ స్థలాలు తదితర వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారు. రెండో వైపు రోడ్స్, కాలువల నిర్వాహణకు నిధులు కోత బెడుతున్నారు. కాలనీ పార్కులు, వార్డు గ్రంథాలయాలను, కమ్యూనిటీ హాల్స్‌ను, ఆటస్థలాలను, పాఠశాలను నిర్వీర్యం చేస్తున్నారు. బ్యూటిఫికేషన్ పేరా నిధులను వృధా చేస్తున్నారు.

ప్రజలకు హాని చేసే విధానాలు అమలు చేస్తూ, ప్రజలపై పన్నుల భారాలు మోపుతూ రెండో వైపున ప్రజల నుండి పన్నుల ద్వారా వస్తున్న ఆదాయాన్ని కార్పొరేటర్లు, ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సి, మంత్రులకు, ఎంపి లకు గిఫ్ట్ కార్డ్‌లు ఇవ్వడాన్ని విశాఖ ప్రజలెవ్వరు హర్షించరు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే అవుతుంది. గతంలో అధ్యయనం పేర రెండు సార్లు కార్పొరేటర్ లతో యాత్రలు నిర్వహించారు. కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇప్పటికీ అధ్యయన రిపోర్టులు ఇవ్వలేదు. ఆసందర్భంగా కార్పొరేటర్ లతో మీరు నిర్వహిస్తున్న అధ్యయన యాత్రలను ప్రజలు విహార యాత్రలుగా భావిస్తున్నారని వాటిని రద్దు చేయమని తెలియ జేస్తూ ఆ యాత్రలను నేను బహిష్కరించిన విషయం తరికి తెలిసిందే. ఇప్పుడు లైఫ్ స్టైల్ షాపింగ్ మాల్‌లో నచ్చినవి కొనుగోలు చేస్కో మని మీరు గిఫ్ట్ కార్డ్‌లు పంపారు. దీనిని కూడా తిరిగి పంపిస్తున్నాను. ఇప్పటికైనా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే చర్యలకు ముగింపు పలకాలని కోరుచున్నాను.

# పూడిమడకలో జగనన్న లే అవుట్లో స్థలాలు కబ్జాపై ఫిర్యాదు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మత్స్యకార గ్రామమైన పూడిమడక జగనన్న లేఅవుట్లో ఖాళీ స్థలాలను కొందరు కబ్జా చేసి పునాదులు , ఫెన్సింగ్లు వేశారు . పూడిమడక జగనన్న లేఔట్ లో ఖాళీ స్థలాలను కబ్జా చేసి పునాదులు వేసినట్లు జనసేన పార్టీ జిల్లా మత్స్యకార నాయకులు చోడిపల్లి అప్పారావు సోమవారం స్పందనలో కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు . పూడిమడక రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 114-2 లో ప్రభుత్వం వారు జగనన్న లేఅవుట్ ఏర్పాటు చేశారు . ఈ లేఔట్ లో ఖాళీ స్థలాలను కొందరు కబ్జా చేయడమే కాకుండా పునాదులు వేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు . వైయస్సార్ జగనన్న కాలనీ లబ్ధిదారులకు మౌలిక సదుపాయాల కోసం కేటాయించిన స్థలాన్ని గ్రామానికి చెందిన నాయకుడు లక్షల్లో డబ్బులు వసూలు చేసి కబ్జాదారులు చేత పునాదులు , ఫెన్సింగ్లు వేయించినట్లు ఆరోపించారు . ప్రభుత్వ స్థలాలను కాపడాల్సిన వారే అవినీతి అక్రమాలకు భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు . దీనిపై అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుల పేర్కొన్నారు .

# విజయభాను సంపాదకీయం

## కలకాలం బతకాలని ఆశిద్దాం

'ఇక్కడ నేను క్షేమం-అక్కడ నువ్వు కూడా/ ముసలి అమ్మా, పాత మంచంకోడూ/మన చిన్నబ్బాయి, చెరువులో కొంగా' అని మొదలవుతుంది ఒక 'సైనికుడి ఉత్తరం'. 'దూరాభారాన ఉన్న కుమారుని కోసం/ వగచే తల్లికి/ చేరువ చేరువౌవుతున్న నువ్వాక ఊరట/ దగ్గర దగ్గరౌతున్న మిత్రుని లే ఖకోసం/ నిలిచిన తరుణికి నీ రాక ఒక బాసట/ వర్తకుడికి నర్తకుడికి ఖైదులో దొంగకి హంతకుడికి/ ఉద్యోగ శప్తుడైన నవీన యక్షునికి/ మనిషికి రాక్షసునికి/ నువ్వు/ దూరాల దారాల్ని విచిత్రంగా/ ఒకే నిమిషము/ అనే కండె చుట్టూ తిప్పగల నేర్పరివి- కూర్పరివి' అంటాడు తిలక్. అనేక బంధాలను ముడివేసే దారం ఉత్తరం. ఉత్తరం అంటేనే మధురమైన జ్ఞాపకం. ఉత్తరం చూసినా, చదివినా ఎన్నో మధురమైన జ్ఞాపకాలు, ఆనందాలు, సంతోషాలు, చేదు నిజాలు, కష్టమైన సంఘటనలు ఎన్నో గుర్తొస్తాయి. అంతటి అనుబంధం ఒక్క ఉత్తరంలోనే వుంది. ఏ తీగకో గుచ్చి%8ా% ఓ మూలన వేలాడదీసిన ఉత్తరాలు%8ా%సంవత్సరాల తరబడి ఎన్నో జ్ఞాపకాలను తమలో దాచివుంచేవి. ఎప్పుడైనా వాటిని కదిలిస్తే%8ా% దోసిట్లో లంకె బిందెల్లా దొర్లిపడతాయి జ్ఞాపకాలు. పుట్టుక నుంచి చావు వరకు ప్రతి సందర్భంతోనూ ఎన్నెన్ని అనుబంధాలను పోగేసుకున్నాయో ఈ ఉత్తరాలు. పోస్టుకార్డుకు చాలా పెద్ద చరిత్ర వుంది. ఒకప్పుడు క్షేమ సమాచారం తెలుసుకోడానికి పోస్టుకార్డే ప్రధాన ఆధారం. సాంకేతికత పెద్దగా విస్తరించని కాలంలో ఉత్తరమే మనుషుల మధ్య వారధి, సమాచారాన్ని చేరవేసే సారథి. ఒకరి క్షేమ సమాచారాలను, లోలోపలి భావోద్వేగాలను మరో మనిషికి అందజేసే వాహికలు ఉత్తరాలు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనుమరుగైంది. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత, ఇ-మెయిల్స్ సదుపాయం పెరగడంతో ఉత్తరం పాత్ర రోజురోజుకూ తగ్గిపోయింది. అయితే, ఇప్పటికీ పోస్టుకార్డును వినియోగిస్తున్న మారు మూల ప్రాంతాలు లేకపోలేదు. ఇ-మెయిల్ నిమిషాల వ్యవధిలో ప్రపంచంలోని ఏ మూలకైనా సమాచారాన్ని పంపించగల వ్యవస్థ. కానీ సమాచార వ్యవస్థ ప్రారంభంలో రాసిన తాళపత్రాన్ని దూరప్రాంతాలకు గుర్రాలపై తీసుకెళ్లి, తిరిగి జాబు కూడా తీసుకొచ్చేవారు. అంత ప్రాచీన కాలంలో కూడా సమాచార వ్యవస్థకు వున్న ప్రాధాన్యత ఈ విషయం ద్వారా తెలుస్తుంది. ఆ తర్వాత కాలంలో ప్రింటింగ్ యంత్రాలు వచ్చి, రవాణా సౌకర్యాలు పెరిగి, ఆవిరి యంత్రం వంటివి అందుబాటులోకి వచ్చిన తర్వాత పోస్టుకార్డు వచ్చింది. పోస్టుకార్డును తొలిసారిగా 1861లో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోనూ, మన దేశంలో 1879 జులై ఒకటిన ప్రవేశపెట్టారు. సుమారు పదిహేనేళ్ళ కిందటి వరకు పోస్టుకార్డుకు జనజీవనంతో విడదీయలేని సంబంధం ఉండేది. ఇంటర్నెట్, సెల్‌ఫోన్‌లు అందుబాటులోకి రావడంతో ఉత్తరాలు, పోస్టుకార్డులకు బ్రేక్ పడింది. ఒకప్పుడు దూరాలను కరిగించి, అనుబంధాలను దగ్గర చేసేవి. ఇప్పుడు మనుషులంతా దగ్గరైనట్లే వుంటారు గాని భౌతికంగా దూరమౌతున్నారు. మానసికంగా దగ్గరవుతున్నట్లు అనిపిస్తున్నా%8ా%అది ఎంతవరకూ అనేది అంతుచిక్కని విషయం. సాంకేతిక పెరుగుదల అవసరమే గానీ, మానవ స్పర్శ, స్పందన ఇ-మెయిల్‌తో లభించదు. పోస్టుకార్డు అందుకొని అందులోని విషయాన్ని చదువుకున్న అనుభూతి మాత్రం రాదు. ఉత్తరంలోని తనవారి దస్తూరిని చూసుకొని, ఆ అక్షరాలను చేత్తో తడుముకొని, గుండెలకు హత్తుకుంటే.. వారిని భౌతికంగా స్పృశించిన అనుభూతి చాలామందికి అనుభవమే.సమాచార వ్యవస్థలో మానవత్వ స్పర్శ ఉత్తరం. ఈ కార్డు ముక్క%8ా%అప్పుడొక అవసరం. ఎప్పుడూ మధురమైన జ్ఞాపకం. అప్పుడప్పుడు ఉద్యమ రూపం. సాహిత్య ప్రక్రియగా కూడా ఉత్తరం యొక్క ప్రాశస్త్యం అనన్యమైంది. ప్రత్యేకించి మనసులోని మమతనంతా రంగరించి రాసిన చలం 'ప్రేమ లేఖలు', మార్క్స్-ఎంగెల్స్ మధ్య నడిచిన ఉత్తరాలు, నెహ్రూ తన కుమార్తె ఇందిరకు రాసిన లేఖలకు చాలా ప్రత్యేకత వుంది. ఆనాటి అమెరికా అధ్యక్షుడు థామస్ జఫర్సన్ తన జీవితకాలంలో దాదాపు ఇరవై వేల ఉత్తరాలు రాశారట. గాంధీజీ, ప్రేమ్‌చంద్ లేఖలు, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగులో రాసిన ఉత్తరాలూ ప్రత్యేకమే. శ్రీశ్రీ, ఆరుద్ర, గురజాడ, బోయి భీమన్న వంటి వారి ఉత్తరాల్లో తెలుగు సాహిత్యం ఉట్టి పడుతుంది. పాలకులకు ఉత్తరాలు రాయడం కూడా ఆనవాయితీగా వస్తోంది. అందుకే ప్రతిపక్షాలు, ఉద్యోగ సంఘాలు, కార్మిక నాయకులు తమ డిమాండ్లను ఉత్తరాల ద్వారా తెలుపుతున్నారు. పోస్టుకార్డు ఉద్యమ రూపానికి ఇప్పుడొక నిర్వచనం. మానవ హక్కుల ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలు పోస్టుకార్డును ఉద్యమ రూపంగా వాడుతున్నాయి. నిరంకుశత్వం, నిర్లక్ష్యం వున్నంతకాలం నిరసనలు, ఉద్యమాలు వుంటాయి. మనిషి వున్నంతకాలం మానవ స్పర్శ వుంటుంది. స్పర్శ వున్నంతకాలం పోస్టుకార్డూ వుంటుంది. ఈ పోస్టుకార్డు కలకాలం బతకాలని ఆశిద్దాం.

## హజ్ కోటాపై భారత్-సౌదీ అరేబియా ఒప్పందం



దిల్లీ: హజ్ కోటాపై భారత్-సౌదీ అరేబియా తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2024 సంవత్సరానికిగాను భారత్ నుంచి 1,75,025 మంది యాత్రికులకు సౌదీ అవకాశం కల్పించనుంది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరఫున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీ, విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి మురళీధరన్.. సౌదీ తరఫున హజ్ మినిస్టర్ డాక్టర్ తౌఫిగ్ అల్ రబియా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కోటా ప్రకారం.. 1,40,020 సీట్లు హజ్ కమిటీ ద్వారా వెళ్లే వారికి కేటాయిస్తారు. 35,005 సీట్లు ప్రైవేటు ఆపరేటర్ల నుంచి వచ్చే వారికి ఇవ్వనున్నారు. యాత్రికులకు కీలక సమాచారం అందించడంలో భారత్ చేపట్టిన డిజిటల్ కార్యక్రమాలను సౌదీ బృందం అభినందించింది. వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం, యాత్రికుల శ్రేయస్సుకు పెద్దపీట వేయడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు స్మృతి ఇరానీ పేర్కొన్నారు. ఈ చర్చల సందర్భంగా వారు చూపిన స్ఫూర్తి, సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు జెడ్డాలోని అబ్దులజీజ్ ఎయిర్ పోర్టులోని హజ్ టెర్మినల్‌ను సందర్శించారు. హజ్, ఉమ్రా యాత్రల కోసం మక్కా, మదీనాలకు వెళ్లే భారతీయుల కోసం సత్వర వీసా పరిష్కారం, అదనపు విమానాలు, రవాణాపరమైన సౌలభ్యం వంటి చర్యలు తీసుకొన్నట్లు ఇటీవల సౌదీ ప్రకటించింది. గత నెల భారత పర్యటనకు వచ్చిన తౌఫిగ్ అల్ రబియా పలు కీలక విషయాలు వెల్లడించారు. భారత యాత్రికులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పలు కార్యక్రమాలు రూపొందించామన్నారు. ఉమ్రా వీసాను 90 రోజులకు పొడిగించడం, పెరుగుతున్న భారత యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నాలుగు రోజుల ప్రయాణ వీసా ఆవిష్కరణ వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## జైలు నుంచి భారీ సెక్యూరిటీతో వచ్చి నామినేషన్ వేసిన సంజయ్ సింగ్



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జైలులో ఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ సోమవారం నాడు రాజ్యసభకు నామినేషన్ వేశారు. జైలు నుంచి భారీ భద్రత మధ్య సివిల్ లైన్స్ వద్దకు తన సహచర పార్టీ నేతలు స్వాతి మాలివాల్, ఎన్డీ గుప్తాలతో కలిసి వచ్చారు. రాజ్యసభకు నామినేషన్ వేసేందుకు కోర్టు నుంచి సంజయ్ సింగ్ అనుమతి తీసుకున్నారు. 'పార్టీ కార్యకర్తలను కలిసిన తర్వాత సంజయ్ సింగ్‌లో ఉత్సాహం పెరిగింది. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది. త్వరలో జైలు నుంచి విడుదలై పార్లమెంట్‌కు వెళతారు' అని సంజయ్ సింగ్ భార్య అనిత విశ్వాసంతో ఉన్నారు. ఢిల్లీలో కొత్త ఎక్సైజ్ పాలసీ రూపకల్పనలో సంజయ్ సింగ్ కీలక పాత్ర పోషించారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చెబుతోంది. కొత్త ఎక్సైజ్ పాలసీ వల్ల మద్యం తయారీ దారులు, హోల్ సేల్, రిటైల్ వ్యాపారులకు లాభదాయకంగా ఉందని పేర్కొంది. అభియోగాలు మోపి సంజయ్ సింగ్‌ను అరెస్ట్ చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఉత్తరప్రదేశ్ నుంచి ముగ్గురిని ఎంపిక చేసింది. శుక్రవారం స్వాతి మాలివాల్‌ను రాజ్యసభకు ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. సంజయ్ సింగ ఎన్డీ గుప్తాకు రెండోసారి అవకాశం కల్పించింది.

## కేజీ బేసీన్‌లో చమురు ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ: రాష్ట్రాల ఆధీనంలో ఉండే ప్రభుత్వ రంగ చమురు, గ్యాస్ ఉత్పత్తి సంస్థ ఆయిల్, నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) డీప్ వాటర్ ప్రాజెక్టులో భాగంగా ఆదివారం చమురు ఉత్పత్తిని ప్రారంభించింది. తూర్పు తీరంలోని కృష్ణా గోదావరి బేసిన్‌లో ప్రధానమైన డీప్వాటర్ ప్రాజెక్ట్ నుంచి చమురు ఉత్పత్తిని ఓఎన్‌జీసీ మొదలుపెట్టింది. అయితే మొదటిసారి బంగాళాఖాతం సముద్ర తీరంలో కష్టతమరైన డీప్ వాటర్ బ్లాక్ నుంచి చమురు ఉత్పత్తిని ప్రారంభించినట్లు కేంద్ర కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి మంత్రి హర్దీప్ సింగ్ పూరి 'ఎక్స్' ట్విటర్‌లో తెలిపారు. దీంతో దేశంలోని ఇంధన ఉత్పత్తి కృష్ణా గోదావరి బేసిన్ లోని లోతైన సరిహద్దుల నుంచి పెరగటం ప్రారంభమైందని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ముందుకు సాగుతోందని తెలిపారు. చమురు ఉత్పత్తి కృష్ణగోదావరి బేసిన్‌లో లోతైన సరిహద్దుల నుంచి పెరగడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఉత్పత్తి రోజుకు 45,000 బ్యారెల్స్, 10 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను ఉత్పత్తి చేయవచ్చని అంచనా వేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుత జాతీయ చమురు ఉత్పత్తికి 7 శాతం, జాతీయ సహజ వాయువు ఉత్పత్తికి 7 శాతం అదనంగా ఉత్పత్తిని సమకూర్చుతుందని తెలిపారు.

## ముంబయి బుల్లెట్ రైలు.. అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్

దిల్లీ: ముంబయి- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక ప్రక్రియ పూర్తయింది. ఈ ప్రాజెక్టు జాప్యానికి ప్రధాన కారణమైన భూసేకరణ పూర్తయింది. గుజరాత్, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీలలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి 100శాతం భూసేకరణ పూర్తయినట్లు నేషనల్ హైస్పీడ్ రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఎక్స్' ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన 1,389.49 హెక్టార్ల భూమిని సేకరించినట్లు తెలిపారు. మొత్తం భూమిలో గుజరాత్‌లో 951.14 హెక్టార్లుబీ దాద్రానగర్ హవేలీలో 7.90 హెక్టార్లుబీ మహారాష్ట్రలో 430.45 హెక్టార్లు చొప్పున సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సేకరించిన భూమికి సంబంధించిన గణాంకాలతో ఉన్న ఓ చార్ట్‌ను ఆయన షేర్ చేశారు. వాస్తవానికి ఈ రైలు ప్రాజెక్టు 2022 నాటికే పూర్తికావాల్సి ఉన్నప్పటికీ భూసేకరణలో ఎదురైన ఆటంకాలతో ఆలస్యమైంది.

# కవి సమయం

## మలినం లేని మనిషి

మలినం లేని మనిషికి మాధుర్యం చిలికింది
కరాబు లేని మనసుకు ఖరీదు యెంతుంది
నబాబు గారికి 'సలామ్' చేసే మనసుంది
హత్తుకు పోయే మనసుకు
ప్రేమే సమాజ మంటుంది.
తలారులైనా... బికారులైనా...
తపస్సు చేసే మనిషికి ప్రేమతో మనసుంది
కసింత మనసున్నా...
మరింత మనసున్నా...
కబీరు ప్రేమే పరమాత్మ అంటుంది;
కబీరు ప్రేమే లోకంలో ఉంటుంది.
ఖజాన విలువుంది - భోగాలంటుంది
మనసున నిలిచే - దైవం ఏమంది;
భుజాన మోసే మనిషికి - బరువే కానుంది
శ్రమతో మనిషికి - దైవం తోడుంది.
ప్రేమ మనసుతో త్యాగం చేసి,
మనిషే సజీవి ఏసు;
చిరునగవులు చిందించి,
శ్రీ కృష్ణుని ప్రేమే సెలయేరు;
సేవకు శ్రమించి - థెరీస మహతల్లి
పునీత పుడమిన పుట్టిన భాగ్యం - ప్రేమను చూపించి.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# పంచాంగం

మార్గశిరం బ॥త్రయోదశి రా.08-34
జ్యేష్ఠ రా. 07-53 వర్జ్యం లేదు

మంగళవారం
09-01 -2024

a **మేషం** : ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. మీ సంతానం కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. C **మిథునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. d **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదు ర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. i**ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..j**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సాను కూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. k **కుంభం** : గృహంలో నూతన వస్తువులను అమర్చు కోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. L **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి,షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.


## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!




మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.




# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్ని చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజు** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.


**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.


# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కనే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.


**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# అర్జీలపై సకాలంలో స్పందించండి

## - జెసి ఇలక్కియ - స్పందనకు 451 అర్జీలు




కాకినాడ, జనవరి 8: జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమానికి జేసీ ఇలక్కియ ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ కె శ్రీరమణి, జెడ్పీ సీఈవో ఎ రమణారెడ్డి, సీపీవో పీ త్రీనాథ్, జిల్లా పంచాయతీ అధికారిణి కె భారతి సౌజన్య, కాకినాడ డీఎల్డీవో పి నారాయణ మూర్తిలతో కలిసి హాజరై జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు.

ఈ అర్జీలను సత్వరం పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు జేసీ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 451 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ ఎస్ ఇలక్కియ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.

ఈ స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబందిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలనన్నారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జేసీ ఎస్ ఇలక్కియ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ గా హరిబాబు



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ గా డాక్టర్ కరణం హరిబాబు నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు డాక్టర్ ను అభినందించారు.

ఆస్పత్రిలో వైద్య సేవలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాజాం ఇన్చార్జ్ డాక్టర్ తలే రాజేష్, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, వైఎస్ఆర్ సీపీ నేతలు పాలవలస శ్రీనివాసరావు, ఎంపీపీ రాజగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ భావాల నిధి సంపూర్ణ



రాజాం (విజయభాను న్యూస్) : వర్ధమానరచయిత మనసు నుండి పెల్లుబికి వస్తున్న ఆదర్శభావాల నిధి ' సంపూర్ణ' కవితా సంకలనం అని రాజాం రచయితల వేదిక నిర్వాహకుడు గార రంగనాథం అన్నారు. ఆదివారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో జరిగిన రాజాం రచయితల వేదిక సమావేశంలో ఆయన బొద్దూరు కు చెందిన బంటుపల్లి గౌరునాయుడు రచించిన ' సంపూర్ణ ' కవితా సంకలనాన్ని ఆవిష్కరించి, పుస్తక పరిచయం చేశారు. అమ్మ, ప్రకృతి, చదువు, సూక్తులు, వ్యక్తిత్వ వికాసం వంటి అనేక విషయాల మీద గౌరునాయుడు ఈ గ్రంథంలో సా మాన్యులకు అర్థం అయ్యే రీతిలో కవితలు, పద్యాలను రచించారని చెప్పారు. దివ్యాంగుడైనప్పటికీ ట్యూషన్ సెంటర్ నడుపుకుంటూ, ఒక ప్రక్క సామాజిక సేవ మరో ప్రక్క కవితా రచన చేస్తున్న గౌరునాయుడు ధన్యజీవి అని రంగనాథం ప్రశంసించారు.


ప్రముఖ సాహితీవేత్త ఒమ్మి రమణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో రాజాపు శాంతారావు, మూడడ్డల శ్రీనివాసరావు, గట్టి పాపారావు, సమతం మహేశ్వర రావు, పెంకి చైతన్య కుమార్, వేగిరెడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న రాజ్య సభ సభ్యులు సి.ఏం రమేష్

అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు. భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో, కేంద్ర ప్రభుత్వా పథకాల అవగాహన కార్యక్రమం. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జి.మాడుగుల మండలం కె.కొడాపల్లి , కుంబిడిసింగి పంచాయితీలలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ్య సభ సభ్యుడు సిఎం రమేష్ గారు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వం, నుంచి వచ్చేటటువంటి పథకాలు, ప్రధానమంత్రి జల జీవన్ మిషన్, ప్రధానమంత్రి గ్రామ సటక్ యోజన పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం,ఉచిత రేషన్,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం. ఉజ్వల యోజన పథకం. గిరిజన ప్రాంతం ఏకలవ్య పాఠశాలలు, గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజీ గిరిజన విశ్వవిద్యాలయం, జాతీయ రహదారులు, పీఎం కిసాన్ వంటి కార్యక్రమాల గురించి మోడీ గారి ప్రసంగాన్ని వీడియో రూపంలో చూపించి, ఎరువులు పిచ్చి కారి మందు కొట్టేటటువంటి, డ్రోను మిసన్ ఉపయోగించి, పంచాయతీ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.


# అట్టహాసంగా రామ్ కోసా పూర్వ విద్యార్థుల కలయిక...

*రంగరాయ కళాశాలలో 6,7 తేదీల్లో రెండు రోజులు పాటు అలరించిన రాయల్స్ రంగరాయన్స్..*
*ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చంద్రబోస్, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి, మాజీ మంత్రి కామినేని బ్రహ్మశ్రీ చాగంటి, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ...*
*వైద్యో నారాయణో హరి... డాక్టర్ లను కొనియాడిన ప్రజా ప్రతినిధులు..*
*గాయని కల్పన మధురమైన ఉర్రూతలూగించిన పాటలతో పూర్వ విద్యార్థుల ఖుషి ఖుషి....*



కాకినాడ... కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ఆవరణలో ఈనెల 7, 8 తేదీల్లో రెండు రోజులు పాటు 12వ రామ్ కోసా పూర్వ విద్యార్థుల కలయిక( అలుమ్ని మీట్) అంగరంగ వైభవంగా జరిగింది దేశ విదేశాల నుండి పూర్వ విద్యార్థులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులు గా ఆస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చంద్రబోస్, ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్ లు విచ్చేశారు. వైద్యో నారాయణో హరి అని, పెద్దలు అన్నారని వైద్యుడ్ని దేవుడితో పోలుస్తామని, అలాంటి గొప్ప వృత్తిని చేపట్టి మనల్ని సృష్టించి ప్రాణం పోసిన ఆ దేవుడు, సమాజంలో వైద్యుడు రూపంలో ఏ వ్యాధి వచ్చిన తిరిగి మళ్ళీ ప్రాణం పోస్తున్నారని వాళ్లకి శతకోటి వందనాలు అని కొనియాడారు. రాంకోసా ప్రెసిడెంట్ వాడ్రేవురవి , సెక్రటరీ వై కళ్యాణ్చక్రవర్తి ట్రెజరర్ చిట్లకిరణ్, స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో విశిష్ట అతిథులను ఘనంగా సత్కరించారు. వచ్చిన అతిథులకు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ప్రసన్న కుమార్ పలుకుతూ ఫోటో ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేశారు. గాయని కల్పన మధురమైన పాటలతో ఉర్రూతలూగిస్తూ పాడగా పూర్వ విద్యార్థుల అందరూ చప్పట్లతో ఖుషి ఖుషి గా ఎంజాయ్ చేశారు.

# వృద్ధ రైతును బాధించడం తగదని జెసికి వినతి



కాకినాడ, జనవరి 8: వ్యవసాయ చేస్తూ జీవనాధారం గడుపుతున్న తనను రెవెన్యూ అధికారులు బాధిస్తున్నారంటూ గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన ఎరికిరెడ్డి చంద్రరాయుడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియకు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జెసికి ఈ వినతి పత్రాన్ని అందించి చంద్రరాయుడు ఆవేదనను వెలిబుచ్చారు. కొడవలి గ్రామంలోని సర్వేనెంబర్ 95/3లో తనకు 25 సెంట్లు భూమి ఉందని ఆ భూమిని తాను 1996లో కొనుగోలు చేశానని దానికి రెవెన్యూ అధికారులు 25 సెంట్లతో కూడిన పాస్బుక్కును కూడా అందించారన్నారు. ఈ మధ్యకాలంలో చేసిన జగనన్న రీ సర్వేలో 9 సెంట్లుగానే ఆన్లైన్లో చూపిస్తుందని దీనిపై తాము ఫిర్యాదు చేయగా మండల సర్వేర్ వచ్చి సర్వే చేయించగా వారు కూడా 25 సెంట్లుగా నమోదు చేశారన్నారు. అయినా 25సెంట్లగా మార్పు చేయటం లేదన్నారు. దీనిపై ఎన్నోసార్లు మండల, రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులకు వినతి పత్రాలు అందించినా ఇంతవరకు న్యాయం జరగలేదని ఎరికిరెడ్డి వాపోయారు. ఈ భూమి విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా అర్జీ పెట్టగా వారు పోలవరం కాలువ తవ్వకాలలో భూమి పోయిందంటూ చేదులూరి నూకరాజు అనే వ్యక్తికి నష్టపరిహారం ఇచ్చామని చెప్పారు. అయినా తనకు సంబంధం లేకపోయినా రీ సర్వేలో 9 సెంట్లు మాత్రమే చూపడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రైతుగా తాను ఎవరిని ఆశించకుండా జీవనాధారం గడుపుతుంటే రెవెన్యూ అధికారులు చేసిన తప్పులకు తాను కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానంటూ వాపోయారు. తక్షణమే దస్తావేజు ప్రకారం పాస్ బుక్లో ఉన్న మాదిరిగా ఆన్లైన్లో 25 సెంట్లుగా భూమి మార్పు చేసి తనకు న్యాయం చేయాలని వృద్ధ రైతు చంద్రరాయుడు జెసిని కోరారు.

# టిడిపి హయాంలో అన్ని శాఖల్లో కాళీ పోస్టులను భర్తీ చేశాము

**వైసిపి 175 నియోజకవర్గంలో అభ్యర్థులను మార్చిన టిడిపి గెలుపు తథ్యం, మాజీ మంత్రి, పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్**



అల్లూరిజిల్లా.విజయభాను. న్యూస్.. పాడేరు..కిడారి క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మీడియతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఒక్క డీఎస్సీ కూడా తియ్యలేని దౌర్భాగ్య స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని చీకట్లో యువత మగ్గుతున్నారని టిడిపి ప్రభుత్వం హయాంలో అన్ని శాఖల్లో కాళీ పోస్టులను భర్తీ చేశామని వైసిపి హయాంలో వాలెంటర్స్ తప్ప ఏమి ఇవ్వలేదు అని రైతులకు వైసిపి భారంగా తయారయ్యిందని రైతులకు ఎటువంటి సహకారం కూడా అందించలేని దుస్థిలో వైసిపి ప్రభుత్వం ఉందని రైతులను ఇరిగేషన్ ప్రాజెక్టలను పూర్తిగా విస్మరించ్చిందని ఇది సంక్షేమ ప్రభుత్వం కాదని సంక్షోభ ప్రభుత్వం అని అన్ని రకాల పన్నులు పెంచిందని సంపద సృష్టించే ఆలోచన జగన్ ప్రభుత్వం కు లేదని హైదరాబాద్ లాంటి నగరానికి నాడు ఎంతో అభిరుద్ది చేసారని ఏపీ లో సంపద సృష్టించలన్న, అభిరుద్ది చెయ్యాలన్న అది ఒక్క చంద్రబాబుకు సాధ్యమని అన్నారు. అలాగే అన్న క్యాంటిన్ లు కట్, సంక్రాతి క్రిష్మస్ కానుకలు కట్, పెళ్లి కనుక చంద్రన్న భీమా, బెస్ట్ ఏవైలాబుల్ స్కూల్ సిట్స్ కట్, ఫీజు రియాంబర్స్ మెంట్ కట్ అని ఇలా వందకు పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసారని విద్యుత్ చార్జీలు మద్యం ధరలు పెట్రోల్ ధరలు పెంచి ఒక్కొక్క కుటుంబం పై 5 నుంచి 6 లక్షల భారం పడుతుందని, టిడిపి హయాంలో టిడ్కో ఇల్లు కడితే వైసిపి ప్రభుత్వం రంగులు వేసుకొంటుందని అన్నారు ఎన్నికల ముందు సిపిఎస్ రద్దు ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం అమరావతే రాజధాని అని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్థులను రిగ్లర్ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమాయ్యని విశ్వాస నియత అంటే ఇదేనా అని మడమ తిప్పక పోవడం అంటే ఇదేనా అని జగన్ ప్రభుత్వం పై ద్వాజం ఎత్తరు. వైసిపి ప్రభుత్వం 95% శాతం ప్రజల మద్దతు కొలిపోయిందని ఓటమి భయంతోనే ఎమ్మెల్యే లను ఎంపీలను నియోజకవర్గలలో మారుస్తుందని ఇటువంటి సంప్రదాయాలు చూడలేదని జగన్ ఎన్ని కుతంత్రాలు చేసిన ప్రజల మద్దతు తో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు కాయమని మాజీ మంత్రి పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

# రక్తదానం చేసే స్ఫూర్తిదాయకంగా నిలిచిన తెదేపా నేతలు


## ఘనంగా మాజీ మంత్రి కోండ్రు జన్మదిన వేడుకలు



రాజాం : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ జన్మదినం సందర్భంగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద భారీ రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజాం టౌన్,రాజాం రూరల్ నియోజక వర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు రక్తదానం చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారు,51 మంది రక్తదానం చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.సేకరించిన మొత్తం రక్తాన్ని రెడ్ క్రాస్ కు అందజేశారు,అనంతరం రాజాం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు రొట్టెలు అందజేసారు.పార్టీ కార్యాలయంలో కేక్ ను కట్ చేసి కోండ్రు మురళీమోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ అధ్యక్షులు నంది ప్రకాష్ రావు, రాజా%శీ% మండల పార్టీ అధ్యక్షులు సుమల మన్మధరావు, పొట్టా చిట్టిబాబు, గురవాన నారాయణరావు, బెనిశెట్టి వెంకటరమణ, టంకాల కన్నా నాయుడు, శాసపు రమేష్ కుమార్, సిమ్మ జగన్నాథం, జరజాన నీలయ్య, మరిపి జగన్మోహన్ రావు, గున్న రమేష్, చిట్టి, ఉత్తర కుమార్, ఆటో కోటి, బి వెంకట బాలమురళి, ఎద్దు మురళి, తోలేటి రాము, కె శంకర్, కాటం శ్రీను, కొంపల్లి రవీంద్ర, నాగళ్ళ రాము, చిట్టి భూషణ్ రావు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు కొత్త సాయి ప్రశాంత్ కుమార్, పెంకి చైతన్య కుమార్ పాల్గొన్నారు.

# హెరిటేజ్ పాడిరైతులకు సంక్రాంతి బోనస్ పంపిణీ


## మేనేజర్ కూండ్రపు శేషు




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ డెయిరీ లక్ష్యమని మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు . సోమవారం మునగపాక మండలం తోటాడ గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న 32 మంది పాడిరైతులకు సంక్రాంతి బోనస్ 1.65 లక్షలు ఆయన పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ పాడిరైతులకు అండగా ఉంటూ , అన్ని డెయిరీల కంటే పాలకు అధిక రేటు చెల్లిస్తున్నామన్నారు . హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాడిరైతు ప్రమాద బీమా రెండు లక్షలు , సహజ మరణానికి 50,000 కుటుంబ నామినికి అందజేస్తున్నట్లు తెలిపారు.

# చీకట్లో యువత భవిత

## పాడేరు తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు..ఒకరి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్లమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా ఉండదని, జగన్మోహన్ రెడ్డి ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి.రాష్ట్రాన్ని కూల్చేశాడని, పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆరోపించారు.సోమవారం పాడేరు మండలం కుమ్మరి పుట్టు ఆమె నివాస గృహమందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యేలను మార్చడం కాదు జగన్మోహన్ రెడ్డి నే మార్చాలని, వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు.వ్యవసాయ శాఖను మూసేశారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడు. ధాన్యం రైతు దగా పడ్డాడన్నారు.పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు ముగ్గురు రైతుల ఆత్మహత్యలు. అన్నదాత ఆక్రందన ఇది.జగన్ రికార్డులు ఏంటో తెలుసా... రాష్ట్రాన్ని కౌలు రౌతు ఆత్మహత్యలో రెండో స్థానంలో.... రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో.. రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చాడన్నారు.ధాన్యం కొనేవారు లేరుడ్రిప్ సబ్సిడీలు రావు.మద్దతు ధరకు మాటే లేదు. అన్నదాతకు బతుకే లేకుండా చేశాడు. రైతు ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.ఇరిగేషన్: తిక్కలోడు తిరునాళ్లకు వెళితే ఎక్కా దిగా సరిపోయింది అన్నట్లు జగన్ రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ ను నాశనం చేశాడు. ఈ ముఖ్యమంత్రికి సాగు కష్టం, నీటి విలువ తెలుసా?అని ప్రశ్నించారు.మనం పట్టిసీమ కడితే చంద్రబాబు పై కోపంతో దాన్ని పాడు పెట్టాడు. బుద్దున్నోడు ఇలా చేస్తాడా? అన్నారు.రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడు. ఎంత నష్టమో ఆలోచించండి.ప్రాజెక్టులు కాదు కదా... కనీసం కాలువల్లో పూడిక తీయని ప్రభుత్వం ఇది. కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టారు. సిగ్గు సిగ్గు... ఈ ప్రభుత్వం పనీతీరు.జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువత. మన బిడ్డల జీవితాల్లో చీకట్లు నింపిన జగన్మోహన్ రెడ్డిని సాగనంపై రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.ఒక్క డిఎస్సీకి దిక్కు లేదు పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదు. పెట్టుబడులు లేవు.

తెదేపా ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చాం. జగన్ మాఫియా తెచ్చాడన్నారు.మనం పెట్టుబడులు తెచ్చాం... జగన్ ప్రభుత్వ టెర్రరిజం తెచ్చి కంపెనీలను పరమేశయని అన్నారు.మనం ఉద్యోగాలు తెచ్చాం... జగన్ గంజాయి తెచ్చాడన్నారు.మనం ఇచ్చినవి టీచర్ ఉద్యోగాలు జగన్ వి వాలంటీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలని ఎద్దేవా చేశారు. పన్నులు బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతూ కూడా మిమ్మల్ని ఉద్ధరిస్తున్నా అనే మాయగాడు జగన్ రెడ్డిఅనిఅన్నారు.అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబరెంట్ కట్, రైతు సబ్సిడీలు కట్, దళిత, బిసిల పథకాలు కట్ చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 100 కుపైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారు.అందుకే ప్రజలు మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారన్నారు.రూ. 10 ఇచ్చి.. 100 కొట్టేయడం తెలుసా. అదే జలగన్న పాలసీ, స్పెషాలిటీ అన్నారు.ఈ జలగ ప్రభుత్వం వేసిన విద్యుత్ చార్జీలు, మద్యం ధరలు, పన్నులు, పెట్రో ధరలు, బాదుడు, అప్పుల వల్ల ఒక్కో కుటుంబంపై ఈ 5 ఏళ్లలో 5 నుంచి రూ.6 లక్షల భారం మోపాడన్నారు.అప్పులు, వడ్డీలు జగన్ తాత వచ్చి కడతాడా.కాదు మీరే కట్టాలి. అందుకే ఈ వీర బాదుడని అన్నారు.జగన్ తీరు ఏంటంటే ఎవరికో పుట్టిన బిడ్డకు తాను తండ్రి అంటాడు. మనం టిడ్కో ఇళ్లు కడితే అతను రంగులు వేసుకుంటాడు. మన ప్రాజెక్టులు కడితే అతని పేరు రాసుకుంటాడు.మీ పొలం సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మేంది? అదేమన్నా ఆయన తాత సొమ్మా? మీ పట్టాపాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకు? అమ్మ తరపు చుట్టమా.. నాన్న తరపు చుట్టమా..?మరుగుదొడ్లపైనా జగన్ బొమ్మలే. ఒక పని చెయ్యి... లోపల కూడా నీ బొమ్మ వేసేయ్! ఛి ఛి..అసలు వీళ్లను ఏమనాలో కూడా అర్థం కావడం లేదు. ఇలా ఎప్పుడైనా చూసామా అని అన్నారు.ఒక్క చాన్స్ అని ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చాడు. అసలు విశ్వసనీయత నాతో పుట్టింది అని చెప్పుకొచ్చాడు. మడమతిప్పడం తెలీదు అన్నాడు. ఆ విశ్వసనీయత ఏ పాటిదో ఒక సారి చూద్దాం.మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హొదా తెస్తాను అన్నాడు. కేసుల కోసం రాజీపడి మొదటి డిల్లీ మీటింగ్ లోనే మెడలు టపీమని దించాడు. ఇదీ జగన్ విశ్వసనీయత.మద్యపాన నిషేధం అని మహిళలను నమ్మించి.... ఏకంగా సొంత బ్రాండ్స్ పెట్టి బూమ్ బూమ్ అమ్మాడు. నిషేదం చెయ్యకపోతే ఓట్లు అడగను అన్నాడా లేదా! అదీ విశ్వసనీయత.సిపిఎస్ రద్దు అని ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వడక పోవడం జగన్ మార్క్ విశ్వసనీయత.ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగంలో రాష్ట్రాన్ని టాప్ లో నిలపడం విశ్వసనీయత.కరెంట్ చార్జీలు పూర్తిగా తగ్గిస్తాను అని.... రూ.200 వచ్చే బిల్లును రూ.2000 చెయ్యడమే జగన్ తిరుగులేని విశ్వసనీయత. మనం నమ్మాలి.ఇక్కడే ఇల్లు కట్టుకున్నా అమరావతే రాజధాని అన్నాడు. మూడు ముక్కలాటతో నవ్వుల పాలు చేశాడు...ఇదీ అసలు సిసలు జగన్ రెడ్డి మాట తప్పని విశ్వసనీయత.నారా సుర రక్త చరిత్ర అని రాజకీయ లబ్ది పొంది... తండ్రి హత్యపై పోరాడుతున్న చెల్లిపైనే కేసు పెట్టాడు. సొంత చెల్లికి అస్థివాటా ఇవ్వకుండా తరిమేశాడు. ఇలా చెపుతూ పోతే ఈ రోజు చాలదన్నారు.మన రాష్ట్రానికి హైదరాబాద్ లాంటి ఒక నగరం ఉండాలి. అప్పుడే ఆదాయం, ఉద్యోగాలు, ఉపాధి. నేడు తెలంగాణ టాప్ స్టేట్ గా ఉంది. అంటే చంద్రబాబు చేసిన అభివృద్ధి బాబు తరువాత వచ్చిన సిఎంలు అన్నీ కూల్చివేసి ఉంటే... ఈ సైకోలా ఆలోచించి ఉంటే హైదరాబాద్ ఉండేదా..?మూడు నెలల తరువాత అమరావతే మళ్లీ క్యాపిటల్. రాసి పెట్టుకోండి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోని రాగానే ప్రజా రాజాధాని పూర్తి చేస్తుందన్నారు. జగన్ పని అయిపోయింది. వైసీపీ 95 శాతం ప్రజా మద్దతు కోల్పోయింది. ఇది సర్వేల మాట.ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలు ముక్త కంఠంతో ఎపి హేట్స్ జగన్ అన్నారు.తన ఇంటి ముందు చెత్తను అటు ఇటు వేస్తూ బదిలీల పేరుతో చెత్త పాలిటిక్స్ చేస్తున్నాడన్నారు.జగన్ 175 మందిని మార్చినా వైసీపీ ఓటమి తలరాతను ఎవరూ మార్చలేరు. ఇది సత్యం. అని అన్నారు. పాడేరు నియోజకవర్గం లో పార్లమెంట్ తో పాటు అరకు పాడేరు కూడా వైసీపీ ఎమ్మెల్యేలకు ఓటమి తప్పదని ఆమె ధీమా వ్యక్తం చేశారు రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కూడా వెంకట సురేష్ కుమార్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ జిమాడుగుల మండల అధ్యక్షులు వంతల కొండలరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనభాగీదారి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**ఈ నెల 9,10,18వ తేదీల్లో జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ**

**నేడు అంబేద్కర్ జంక్షన్ నుంచి అంబేద్కర్ భవన్ వరకు మారథన్**

**అంబేద్కర్ ఆడిటోరియం, విఎంఆర్డిఎలో రక్తదాన శిబిరాలు**

**జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : అమరావతిలోని స్వరాజ్ మైదానంలో జనవరి 19న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో జనభాగీధారి పేరిట ఈ నెల 9 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న జిల్లా స్థాయి చైతన్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని, విజయవంతం చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం 7.00 గం.లకు స్థానిక ఎల్.ఐ.సి బిల్డింగ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి రామాటాకీస్ వద్దనున్న అంబేద్కర్ భవన్ వరకు జిల్లాస్థాయి మారథాన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన జేకేసీ కార్యక్రమం అనంతరం డీఆర్ఓ జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మంగళవారం, బుధవారం, జనవరి 18న పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ అంబేద్కర్ భవన్ లో ఉదయం 09.00 గం. ల నుండి రక్తదాన కార్యక్రమం, జిల్లా స్థాయి ఫోటో ఎగ్జిబిషన్, అంబేద్కర్ జీవిత చరిత్రపై తీసిన షార్ట్ ఫిల్మ్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతి ప్రధానం ఉంటుందని చెప్పారు. అలాగే 18న ఉదయం 09.00 గం.లకు ఎల్ఐసి భవనం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలంకరణ, మానవహారం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు ఉన్నట్లు వివరించారు. అదే రోజు ఉదయం 11.00 గం.లకు అంబేద్కర్ భవన్ లో సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో జనవరి 9, 10 తేదీల్లో రక్తదాన కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా అధికారులు, వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది భాగస్వాములు అవుతారని తెలిపారు. రక్తదాన కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని చెప్పారు.

# వ్యర్థాలకు నిప్పు పెట్టకండి

**– జివిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : నగరంలో గల వ్యర్థాలకు నిప్పు పెట్టరాదని జివిఎంసి కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ నగర ప్రజలకు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. జివిఎంసి పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున వ్యర్థాలు పేరుకుపోతున్న దృష్ట్యా వాటికి తరలించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు జివిఎంసి చేపట్టిందని ఇప్పటికే తాత్కాలిక పారిశుద్ధ సిబ్బందిని, ప్రైవేటు వాహనాలను చెత్త తరలించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యర్థాల తొలగింపులో కొంత ఆలస్యం అవుతున్నందున నగర ప్రజలు సహకరించాలని కోరారు. అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల సమీప ప్రదేశాలలో రోడ్లపై, బహిరంగ ఖాళీ ప్రదేశాలలో, పలు చోట్ల వ్యర్థాలను పోగిచేసి నిప్పు పెట్టడం ద్వారా విశాఖ నగరం కాలుష్యంతో నిండి పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతుందన్నారు. కావున నగరంలో గల నివాసితులు, బహుళ అంతస్తులు, గేటెడ్ కమ్యూనిటీ వద్ద వ్యర్థాలకు నిప్పులు పెట్టరాదని కమిషనర్ తెలిపారు. కాలనీవాసులు, నివాస సంక్షేమ సంఘ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇటువంటి చర్యలు చేపట్టిన వారిని అడ్డుకొని వారికి నగర పరిరక్షణ దిశగా అవగాహన కల్పించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. వ్యర్థాలకు నింపు అంటించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.





# అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా పనిచేయాలి

**– జేకేసీలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున**

**– వివిధ సమస్యలపై 322 వినతులు అందించిన అర్జీదారులు**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : జగనన్నకు చెబుదాం (జేకేసీ) కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్య పరిష్కరించాలని, ఆ దిశగా జిల్లా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, డీఆర్వో కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. స్పందనకు 322 వినతులు అందగా వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 131, జీవీఎంసీకి చెందినవి 83, పోలీసు శాఖకు సంబంధించినవి 24, ఇతర విభాగాలకు చెందినవి 84 ఉన్నాయి.

కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చిన అర్జీదారునికి నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారం చూపాలన్నారు. తద్వారా వారిలో సంతృప్తి స్థాయి పెరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జేకేసీకి వచ్చే అర్జీదారుని సమస్యను సావధానంగా వినాలని, తదుపరి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి, తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలతో ఉండాలన్నారు. అనంతరం వివిధ శాఖలలో పెండింగ్ అర్జీలపై కలెక్టర్ ఆరా తీశారు. ఎప్పటికపుడు పరిష్కార చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.


కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఏసీపీ బాపూజీ, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ ఏడీసీ వర్మ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ పై విధులకు హాజరైన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం జనవరి 8: కాలుష్య రహిత విశాఖ లక్ష్యంగా, పర్యావరణ పరిరక్షణ దిశగా జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ సోమవారం సైకిల్పై జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని విధుల అనంతరం నడక మార్గాన తమ క్యాంపు కార్యాలయమునకు చేరుకొని పలువురికి ఆదర్శంగా నిలిచారు. కాలుష్య నియంత్రణకు కనీసం వారంలో ఒక రోజు నగర ప్రజలు తమ సొంత వాహనాలను విడిచి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో నగర ప్రజలకు విజ్ఞప్తి చేసారు. కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సైకిల్, నడక మార్గాన్ని కూడా అవలంబించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగు పరచుకోవచ్చని కమీషనర్ తెలిపారు. అలాగే విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల యాజమాన్యం తమ సిబ్బంది వారంలో ఒక రోజు ప్రజా రవాణాను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కమీషనర్ సూచించారు.



# విజయభాను నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాం (విజయభాను న్యూస్) : విజయభాను పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు. రాజాం పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కరణం హరిబాబు చేతులుమీదుగా ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించి పాఠకులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎల్ టీ రవి, విజయభాను పత్రిక సీనియర్ రిపోర్టర్ కల్లేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా యువభేరి సాంస్కృతిక ఉత్సవం

**– నేడు బహుమతుల ప్రధానోత్సవం**





ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్)** : ఉత్సహభరితంగా యువభేరి సాంస్కృతిక ఉత్సవం ఘనంగా జరుగుతోంది. ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న 37వ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్(యూనిఫెస్ట్) 2023-24 ఉత్సహభరిత వాతావణంలో నిర్వహిస్తున్నారు. నాల్గవరోజున యువ భేరి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం వెస్ట్రన్ గ్రూప్ సాంగ్, మైమ్, క్లాసికల్ వోకల్ సోలో, కార్టూనింగ్, డిబేట్ పోటీలు, మధ్యాహ్నం ఫోక్-ట్రైబల్ డాన్స్, క్లాసికల్ డాన్స్, ఇనస్టలేషన్, స్కిట్, మెహందీ పోటీలను నిర్వహించారు. అన్ని విభాగాలలో పోటీలు సోమవారంతో ముగిసాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ఏయూ కన్వెన్షన్ సెంటర్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తారు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పాండిచ్చేరి నుంచి 23 విశ్వవిద్యాలయాకు చెందిన 800 మంది విద్యార్థులు ఈ యూత్ ఫెస్టివల్లో పాల్గొన్నారు. ఆరు విభాగాలలో 28 అంశాలలో పోటీలు నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి నిపుణులైన 19మంది న్యాయ నిర్ణేతలు విజేతలను ఎంపిక చేసారు. జాతీయ స్థాయిలో పేరుగాంచిన న్యాయ నిర్ణేతలు విద్యార్థుల ప్రతిభను ప్రత్యక్షంగా వీక్షించి విజేతలను ఎంపిక చేసారు. ది అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ(ఏఐయూ) కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, ఏయూ సమన్వయంతో నిర్వహిస్తోంది. సాంస్కృతిక పోటీలను ఏఐయూ అబ్జర్వర్ డాక్టర్ మనీష్ జంగ్ర పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమ ఏర్పాట్లు కల్చరల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ పరిశీలించారు.



# రీడింగ్‌రూమ్‌ని పరిశీలించిన రిజిస్ట్రార్

ఆంధ్రవిశ్వవిద్యాలయం రీడింగ్ రూమ్‌ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ సోమవారం సందర్శించారు. రీడింగ్ రూమ్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు.

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పలువురు విద్యార్థులతో మాట్లాడి, పరీక్షకు సన్నద్ధమవుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రంధాలయం, రీడింగ్ రూమ్‌లలో నూతనంగా ఏర్పాటు చేసిన సవతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు రిజిస్ట్రార్ సూచించారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com